# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



**WANTED** విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 37 | వరంగల్ | గురువారం, 16 అక్టోబర్ 2025 | పేజీలు : 02




## దొంతి కాంతమ్మకు ముఖ్యమంత్రి నివాళి

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ పీజీఆర్ గార్డెన్ లో వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని సంతాపం తెలిపారు. కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి


**పాలకుర్తి వాణి, పాలకుర్తి / కొడకండ్ల :** రైతు సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి మండలం పాలకుర్తి, తొర్రూరు జే, తీగారం, కొడకండ్ల మండలం కొడకండ్ల, రామవరం గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యము ఆమె పరిశీలించారు గ్రామంలోని రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘన స్వాగతం పలికారు. రైతులు పండించిన పంటపై తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం చే ప్రతి రైతు కుటుంబానికి మద్దతు లభిస్తోంది అని పేర్కొన్నారు. గ్రామ రైతులు నాయకులు ఎమ్మెల్యే నాగలి బహుకరించి, రైతు పక్షపాతి ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేరు గడిస్తున్నదని కొనియాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, మంజుల, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, రాజేష్ నాయక్, సాయి కృష్ణ, వీరమనేని యాకాంతరావు, అశోక్ రెడ్డి, ఎర్రబెల్లి రామారావు ఎర్రబెల్లి రాఘవరావు, చిలువేరి కృష్ణమూర్తి, పోగు శ్రీనివాస్, కారు పోతుల వేణు గౌడ్, పులి గణేష్ గౌడ్, ఎండి మదర్, కిషన్ నాయక్, పాల్గొన్నారు.





## నేడు శ్రీశైలంలో ప్రధాని మోదీ పర్యటన

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** శ్రీశైలంలో గురువారం ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో ఆయన కాన్వాయ్ కోసం ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ రెండు గంటల పాటు శ్రీశైలం ప్రధాన మార్గాల్లో వాహనాల రాకపోకలను నిలిపివేసి, రూట్ క్లియరెన్స్ చేపట్టారు. భద్రతా విభాగం, పోలీసు శాఖలు కలిసి మొత్తం మార్గాన్ని పరిశీలించాయి. ప్రధాని పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంతరాలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసే దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.





## ఆలయాల అభివృద్ధి జరగాలి

- ఆలయాల భూములను కాపాడాల్సిన బాధ్యత మనదే..
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- ఘన్‌పూర్‌లోని ఆలయలపై సమీక్ష

3





# ఇలాగైతే ఎలా మహాప్రభో!



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** పై చిత్రాలను ఓసారి పరిశీలిస్తే.. పట్టణంలో పాలన ఎలా ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. ఇటీవల వరుసగా వర్షాలు పడుతుండడంతో ఎక్కడపడితే అక్కడ పందులు, కుక్కలు విరివిరిగా చనిపోతున్నాయి. ఆయా కబేళాలు దుర్వాసన రావడంతో స్థానికులు గమనించి పాలకుర్తి పంచాయతీ అధికారులకు సిబ్బందికి సమాచారం అందజేస్తున్నారు. అయినా వారు వెంటనే స్పందించడం లేదు. ఒక రెండు రోజుల తర్వాత వచ్చి కుళ్ళిన కబేళాలను ద్విచక్ర వాహనాలపై లేదా తాడుతో కట్టి లాక్కెళ్ళడం వంటి దృశ్యాలు తారాస పడుతున్నాయి. ఇలా తీసుకెళ్లడం వల్ల జంతువుల శరీర భాగాలు విడిపోయి రహదారులపై పడి ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలా కాకుండా ప్రత్యేకమైన వాహనంలో తరలించాలని వారు కోరుతున్నారు. ఈ సమస్యపై పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారిని వివరణ కోరగా మరోసారి ఇటువంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.



# ధాన్యం కొనుగోళ్లపై మంత్రుల సమీక్ష

**పాలకుర్తి వాణి, జనగామ :** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎస్ రామకృష్ణా రావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లపై బుధవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోళ్లపై సలహాలు సూచనలు ఇచ్చి దిశానిర్దేశనం చేశారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ బె న్ష లోమ్, ఆర్డీఓలు, సివిల్ సప్లై, మార్కెటింగ్ అధికారులు హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్యాడి వినియోగం తెలంగాణలో ఎక్కువగా ఉందని, ఖరీఫ్ ప్రొక్యూర్మెంట్ ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వ ఎంఎస్పీ, బోనస్ అందించడానికి సిద్ధంగా ఉందని, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ట్యాబ్ ఎంట్రీ జరిగేలా చూడాలని ఆదేశించారు. క్వాలిటీ ప్రకారం కొనుగోలు జరగాలని, ఎఫ్సిఐలతో పాటుగా ప్రైవేట్ గోడౌన్ లను అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలని సూచించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. దేశంలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని, ఎలాంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆర్డీవోలు, సివిల్ సప్లై, మార్కెటింగ్ తదితర శాఖ ల అధికారులతో సమీక్షించారు.



# విద్యార్థినులకు ట్రంకు పెట్టెలు

పాలకుర్తి వాణి, పాలకుర్తి: ప్రతిష్టాత్మక జేఎన్టీయూ సంస్థ నిరుపేద విద్యార్థులకు బాసటగా నిలుస్తుంది. మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గంటా రవీందర్ చెరువుతో సుమారు 250 ట్రంకు పెట్టెలు సమకూరాయి. ఆయా పెట్టెలను రవీందర్ తో పాటు ప్రముఖ ఆర్మీ మాజీ వైద్యులు మాచర్ల బిక్షపతి ఇటీవల పాలకుర్తి కస్తూరిబా విద్యార్థినులకు అందజేశారు.





# జాతీయ పశువ్యాధుల నివారణ కరపత్రాల ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారం వడ్డేపల్లిలోని పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నెలరోజుల పాటు జరిగే టీకాల కార్యక్రమాల కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. కావ్య మాట్లాడుతూ.. పశు సంపద అనేది ఎంతో విలువతో కూడుకున్నదని అన్నారు. గతంలో పశుసంపద పశువులు, గొర్రెలు, మేకలు, ఆవులను ఒక ఆస్తిగా చెప్పుకునే వాళ్లని ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడం బాధాకరం అన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకృష్ణ, వైద్యులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు

- **జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ ఎస్.మురళీధర్ రావు**



**పాలకుర్తి వాణి, జనగామ :** జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గో జాతి, గేద జాతి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. జాఫర్ గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామపంచాయతీ వద్ద పశు వైద్య అధికారులు టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొదటిరోజు 23 క్యాంపులు నిర్వహించి 522 రైతులకు సంబంధించిన 5,748 పశువులకు టీకాలు వేసారని జిల్లా పశు వైద్యాధికారి మురళీధరరావు తెలిపారు. నవంబర్ 14 వరకు నెలరోజులపాటు ఈ టీకా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. నాలుగు నెలలు నిండిన పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణకు టీకా వేయించాలన్నారు. పశువులకు ఈ వ్యాధి సోకకుండా సంవత్సరంలో రెండుసార్లు అనగా ప్రతి ఆరు నెలల కు ఒకసారి తప్పనిసరిగా టీకా వేయించాలన్నారు. అంతేగాక వేయించిన ట్లుగా పశువులకు ట్యాగ్ వేయడం జరుగుతుందన్నారు. పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ దేవేందర్, పశు వైద్యులు డాక్టర్ శ్రీనాథ్, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ మహోత్సవం వేడుకలు



**పాలకుర్తి వాణి, నర్మెట :** గర్భిణీ బాలింతలు, చిన్నారులు పోషక విలువలు కల ఆహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ జి. సునితా దేవి అన్నారు. మండలంలోని వెల్దండ గ్రామంలో పీహెచ్సీలో పోషణమాసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్వైజర్ సునితాదేవి మాట్లాడుతూ.. తల్లులు, గర్భిణీలు, చిన్నారులు మనకు అందుబాటులో ఉన్న ఆహారపదార్థాలు పాలు, గుడ్లు, ఆకుకూరలు, చేపలు, బెల్లం, పప్పులు, బిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎఎస్పీ అమృత, అంగన్వాడీ టీచర్లు కుంటి రాంబాయి, మమత, మంజుల, విజయకుమారి, లీల, నాగమ్మ, ఉమ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దొంతి కాంతమ్మకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నివాళి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మృతి చెందారు. పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హన్మకొండలోని PGR గార్డెన్ లో వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని సంతాపం తెలిపారు. యశస్విని రెడ్డి కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని వారికి సాంత్వన చెప్పారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సైతం పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంతమ్మ గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.



# ఆలయాల అభివృద్ధి జరగాలి

- ఆలయాల భూములను కాపాడాల్సిన బాధ్యత మనదే
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**పాలకుర్తి వాణి, జనగామ ప్రతినిధి :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని అన్ని ఆలయాల ను అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన సదుపాయా లు కల్పించాల్లన్నదే తన ఆలోచన అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. నియోజకవర్గ పరిధిలో గల ప్రధాన ఆలయలపైన జిల్లా కలెక్ట ర్ రిజ్వాన్ బాషా షేక్, ఎండోమెంట్ జాయింట్ కమిషనర్ రామ క్రిష్ణ రావులతో కలిసి ఆలయ కమిటీ చైర్మన్లు, ఈఓలు, రెవిన్యూ, ఇంజనీరింగ్ అధికారులతో కడియం శ్రీహరి కలెక్టర్ కార్యాల యం లోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మా ట్లాడుతూ.. అన్ని దేవస్థానాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఎండోమెంట్ అధికారులకు సూచించారు. జీడికల్ రామచం ద్ర స్వామి ఆలయం, చిల్పూర్ బుగులు వెంకటే శ్వర స్వామి ఆలయం, స్టేషన్ ఘనపూర్ తిరుమ లనాథ స్వామి ఆలయం, నవాబ్ పేట కోదండ రామస్వామి ఆలయం, చిన్నపెండ్యాల లక్ష్మి నరసింహా స్వామి ఆలయం, జఫర్ గడ్ లక్ష్మి నరసింహా స్వామి ఆలయం మొత్తం ఆరు దేవస్థా నాలకు సంబందించి ఆలయాల అభివృద్ధి పైన క్షుణ్ణంగా రివ్యూ నిర్వహించారు. దేవాలయాల భూములు అన్యాక్రాంతం కావద్దని, దేవస్థానం పేరు మీదున్న అన్ని భూముల సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయాల భూములను కాపాడాల్సిన బాధ్యత మనదేనని, ఎట్టి పరిస్థితుల్లో అక్రమణలను ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. జనగాం, స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓలు గోపీరామ్, వెంకన్న, స్టేషన్ ఘనపూర్, చిల్పూర్, లింగాలఘనపూర్, జఫర్ గడ్, రఘు నాథపల్లి మండలాల తహసీల్దార్ లు, జీడికల్, చిల్పూర్ దేవస్థానం కమిటీ చైర్మన్ లు, దేవస్థా నాల ఈ ఓ, ఇతర అధికారులు, దేవాలయ కమిటీ డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

**పాలకుర్తి వాణి, జఫర్‌గడ్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనూరులో చదువుతున్న ఆరో, ఏడో తరగతికి చెందిన 50 మంది విద్యార్థులకు మహాత్మ హెల్పింగ్ హాండ్స్ బాసటగా నిలిచింది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంట రవీందర్ సహకారంతో 15 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ యూనిఫామ్ ను బుధవారం ఉపాధ్యా యులు విద్యార్థులకు అందజేశారు. రవీందర్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ముఖ్య మంత్రిని కలిసిన వరంగల్ సీపీ

**పాలకుర్తి వాణి, హనుమకొండ:** హన్మకొండ పర్యటనలో భాగంగా బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేశారు.





# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** నియోజకవర్గ కేంద్రంలో మారుమూల ఆవాస ప్రాంతాలైన తండాలకు రోడ్ల సౌకర్యం కోసం ప్రభుత్వం రూ.30 కోట్లను విడుదల చేసినందుకు చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడ్య మంజుల భాస్కర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరభిషేకం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారా యణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షు రాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పాలకుర్తి నియో జకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కంకణం కట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కిషన్ పాటిల్, ఎస్టీ సెల్ నాయకులు రవీందర్, అనిల్, సురేష్, యాకూబ్, బాలాజీ, సోమన్న, అశోక్, రాందన్, లచ్చిరాం, రవి, వెంకన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లు తనిఖీలు చేస్తే పాఠాలు చెప్పేది ఎవరు?

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మడి అశోక్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** ఉపాధ్యాయు లకు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత అప్పగించే ఉత్తర్వులు నిలిపివేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షుడు ఇమ్మడి అశోక్ కోరారు. రాష్ట్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పనితీరును పర్యవేక్షించడానికి ఎస్జీటీ, ప్రాథ మిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికా రులుగా నియమించి బాధ్యతలు అప్పగించడం సరికాదని అన్నారు. విద్యారంగ తిరోగమన చర్య. ఇది విద్యారంగ సంక్షోభానికి దారితీస్తుందని తెలిపారు. వెంటనే ఈ ఉత్తర్వులను విరమించా లని,రాష్ట్రంలో ఉన్న 24వేల 146 పాఠశాలలను



తనిఖీ చేయడానికి పది సంవత్సరాల అనుభవం ఉన్న సుమారు 1473 మంది ఉపాధ్యాయులకు తనిఖీ బాధ్యతలు అప్పగించాలని సూచించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341